1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

శుక్రవారం | 16 ఆగస్టు, 2024 | www.navatelangana.com

కోల్‌కతా ఘటనపై మెడికల్ కళాశాలలో నిరసన

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కోల్‌కతాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మహిళా డాక్టర్‌పై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ వైద్య విద్యార్థినీపై అత్యాచారం జరగడం దారుణమని, నిందితున్ని అదుపులోకి తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో కూడా రక్షణ లేకుండా పోవడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ కుమార్, అధ్యాపకులు సత్యం, ప్రియదర్శిని, సిబ్బంది పాల్గొన్నారు.

పొన్కల్ యువశక్తి యూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని పొన్కల్ గ్రామ యువ శక్తి యూత్ కమిటీని గురువారం మండల కేంద్రంలో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మర్రిపల్లి శేఖర్, అధ్యక్షునిగా కుదురుపాక పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షుడిగా రాగుల రవి, కార్యదర్శిగా కుదురుపాక రాజేష్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పర్ల రాజేష్, కోశాధికారిగా దాసరి సతీష్ కుమార్, ప్రచార కార్యదర్శి సిరవెని సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువశక్తి యూత్‌ని మరింత బలోపేతం చేసి, సమాజ సేవలో పాల్గొంటామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా.. తిరంగా.. పండగ..!

- ఉమ్మడి జిల్లాలో రెపరెపలాడిన త్రివర్ణపతాకం
- జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ఊరూ..వాడ స్వాతంత్ర్య దినోత్సవ సందడి





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. జిల్లా కేంద్రాల్లోని పోలీసు పరేడ్ మైదానాల్లో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన ఈ వేడుకలకు ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఈ వేడుకలకు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.




ఆదిలాబాద్


నిర్మల్


ఆసిఫాబాద్


మంచిర్యాల

వాగు దాటి... అన్వేషణ

- పెద్దపులి నా..? చిరుత నా...!
- ఆనవాళ్లు ధొరక్క..అన్వేషణ



నవతెలంగాణ-కెరమెరి

పెద్ద పులి సంచరిస్తుందనే పుకార్లు షికార్లు చేస్తుండటం తోకోట, పరందోలి, కరంజివాడ జన్కాపూర్, లక్మాపూర్, అనార్‌పల్లి, బొరిలాల్ గూడ గ్రామాలకు చెందిన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గురువారం లక్మాపూర్ అటవీ ప్రాంతం సమీపంలోని చెళ్ళలో పెద్ద పులి తారసపడినట్లు గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో ఎఫ్ఆర్ఓ మజారోద్దీన్ సిబ్బందితో కలిసి వాగు దాటి చేరుకున్నారు. కోట, లక్మాపూర్ అటవీ ప్రాంతంలో అన్వేషించారు. వర్షం పడడటం ఎలాంటి అడుగు జాడలు లభించలేదని అధికారులు చెబుతున్నారు. వారం రోజులుగా పెద్ద పులి సంచరిస్తుందనే వార్త ఆయా గ్రామాల ప్రజలు చెళ్ళకు వెళ్లేందుకు జంకుతున్నారు. మేక, కుక్కపై దాడి చేసి హతమార్చడంతో పెద్ద పులి నా చిరుత నా అటవీ శాఖ అధికారులు మాత్రం తేల్చలేక పోతున్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నుల అందజేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. అంతకుముందు క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శంకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి ఆదిత్య, మార అజయ్ కుమార్, కొడిపాక వేణుగోపాల్, గుండా ప్రమోద్, గుండా బాలేశ్వర్, ఎక్కిరాల శ్రీనివాస్, బోనగిరి సతీష్ బాబు, పిన్నా వివేక్, కాసం వినేష్, పాత శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో పాస్టర్లు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మహేష్, పాస్టర్లు పొన్నాల నారాయణ, టి.రాజు, రాజేష్, సుప్రీమ్, జాన్ పాల్, బండి రాజు, మురళి పాల్గొన్నారు.

ప్రోటోకాల్ రగడ

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవంలో ప్రోటోకాల్‌లో అవమానం జరిగిందని ఏరియా ప్రాతినిధ్య సంఘం ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి వేడుక సభ ప్రాంగణం నుండి వాకౌట్ చేశారు. దీంతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహులు తప్పిదాన్ని ఒప్పుకొని బుజ్జగించే ప్రయత్నం చేశారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-జన్నారం

పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలం అధ్యక్షుడిగా కట్ట రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా నగరు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా మామిడి నర్సయ్య, ఎర్ర ప్రవీణ్ కుమార్ మండల ఉపాధ్యక్షులుగా విజయకుమార్, సాధన నర్సయ్య, మెస్రం కిషన్‌రావు కార్యదర్శులుగా శ్రీదేవి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాసపల్లి రవి, వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిరుమలరెడ్డి ఎన్నారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో తమ సంఘం ముందజలో ఉంటుందని అన్నారు. గతంలో ప్రమోషన్స్, పండిట్ అప్గ్రేడేషన్ జరగడానికి ప్రధాన భూమిక పోషించిందన్నారు. అంతే కాకుండా త్వరలో ప్రతి ప్రైమరీ స్కూల్‌కు బీఎస్‌హెచ్ ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. బకాయిలుగా ఉన్నాయని త్వరలో ముఖ్యమంత్రిని కలిసి మంచి పీఆర్సీ ఇప్పించే విధంగా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్టీయూ సంఘం నిరంతర పోరాటం చేస్తుందని ఏకీకృత సర్వీస్ రూల్ సాధనకై కృషి చేస్తామని జీపీఎఫ్ బకాయిలు మెడికల్ రియంబర్స్మెంట్ తదితర బకాయిలను వెంటనే చెల్లించడానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ విజయకుమార్, రాష్ట్ర నాయకులు పిట్ట రాజారావు, కొండు జనార్ధన్ నెమలికొండ ప్రభాకర్, గాయాల శ్రీనివాస్, జాజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్‌కు ఉత్తమ పురస్కారం

నవతెలంగాణ-మంచిర్యాల

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లాలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న జిల్లా అధికారులు, ఉద్యోగులకు సేవ పురస్కారాలు అందించారు. ప్రభుత్వ సలహాదారు హార్కర వేణు గోపాల్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ పట్టణ మహిళ పోలీస్‌స్టేషన్ షీ టీమ్ విభాగంలో పని చేస్తున్న మహిళ కానిస్టేబుల్ వి.జ్యోతికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

మలుపులు తిరుగుతున్న సాంబయ్య మృతి కేసు

- ముందే అనుమానం వ్యక్తం చేసిన 'నవతెలంగాణ'
- నేడు మృతదేహానికి రీ పోస్టుమార్టం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం బురదగూడ గ్రామానికి చెందిన కొట్రంగి శ్యాంరావు అలియాస్ సాంబయ్య (36) మృతి కేసు మలుపులు తిరుగుతోంది. ఈయన మృతిపై పలు అనుమానాలున్నట్లు ఈ నెల పదో తేదీన నవతెలంగాణలో 'హత్యా, ప్రమాదమా.. మృతిపై పోలీసుల మళ్లీ విచారణ' శీర్షికతో వార్తా కథనం ప్రచురితమైన విషయం తెల్సిందే. బురదగూడ గ్రామానికి చెందిన శ్యాంరావు అలియాస్ సాంబయ్య ఈ నెల మూడో తేదీన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదవశాత్తు మంచం మీది నుండి కింద పడి మృతి చెందినట్లు మృతుని తల్లి భీంబాయి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో రూరల్ ఎస్ఐ సానియా కేసు నమోదు చేశారు. కాని సాంబయ్య ప్రమాదవశాత్తు మృతి చెందలేదని, హత్యకు గురయ్యాడని తర్వాత జిల్లా ఎస్పీకి సమాచారం అందింది. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు మళీ విచారణ చేపట్టారు. బురదగూడ గ్రామంలో విచారణకు వెళ్లిన పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో వారు సాంబయ్యకు చికిత్స చేసిన డాక్టర్లను ఆరా తీసినట్లు తెలిసింది. స్థానికంగా ఉన్న రెండు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో పాటు సాంబయ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన వైద్యుడు, మంచిర్యాలకు చెందిన ఫోరెన్సిక్ నిపుణులను గత మూడు రోజులుగా పోలీసులు విచారిస్తూనే ఉన్నారు. వీరి విచారణలో శ్యాంరావు మృతి ప్రమాదవశాత్తు జరగలేదని, మృతదేహంపై గాయాలున్నట్లు తేలినట్లు తెలిసింది. దీనితో పోలీసు ఉన్నతాధికారులు మృతదేహానికి మరోసారి పోస్టుమార్టం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఆర్డీఓ, ఇద్దరు ఫోరెన్సిక్ మెడికల్ ఆఫీసర్లు, కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. రీ పోస్టుమార్టం నివేదిక ఆధారంగా శ్యాంరావు హత్యకు గురయ్యాడా లేక ప్రమాదవశాత్తు మృతి చెందాడా అనే విషయం వెలుగులోకి రానుంది.

జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదాం..!

- ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలు అమలు
- మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి కృషి
- ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదామని ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ,మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని తెలిపారు. అన్నదాతల కోసం ఇప్పటికే రెండు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తిచేశామని..మూడో విడత సైతం తాజాగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనేక మంది మహానుభావుల పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం సాధించుకున్నామని తెలిపారు.

ఆరుగ్యారెంటీలతో సంక్షేమం..!

ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని, మహాలక్ష్మీ, గృహజ్యోతి, యువ వికాసం, చేయూత, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 83,22,681మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులు పరిష్కరించడానికి ఎంపీడీఓ కార్యాలయాల్లో సేవా కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. గృహజ్యోతి పథకం కింద 95,037మందికి 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. రూ.500లకే గ్యాస్ సబ్సిడీని 95,115మంది లబ్ధిదారుల అర్హులు కాగా ఇప్పటి వరకు 73,256మందికి సిలిండర్ సరఫరా చేసినట్లు వివరించారు. రైతురుణ మాఫీ పథకం కింద రెండు విడతల్లో 36,387మంది రైతులకు రూ.322.29కోట్లు జమ చేసినట్లు వివరించారు. మూడో విడత సైతం జమ చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వం రూ.10లక్షలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద స్వయం సహాయక సంఘాల మహిళలు రాబోయే ఐదేండ్లలో ఆర్థికాభివృద్ధి సాధించేలా కృషిచేస్తుందని చెప్పారు.

చనక- కోర్టకు నిధులు..!

పెన్‌గంగా ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం రూ.1596కోట్లు మంజూరుచేసిందని ఇప్పటి వరకు రూ.1023కోట్లు ఖర్చు చేసి పనులు చేపటినట్లు వివరించారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లోయర్ పెన్‌గంగా, చనక-కోర్ట ప్రాజెక్టుల భూసేకరణకు రూ.134కోట్లు బడ్జెట్‌లో కేటాయించినట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద 676 పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 468 పంచాయతీలకు రూ.6.60కోట్లు నిధులు 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలయ్యాయని చెప్పారు. పురపాలికకు రూ.2.35కోట్లతో 33 అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. రోడ్లు భవనాలశాఖ ద్వారా ఉండం- ఆదిలాబాద్ మధ్య రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం రూ.97.20కోట్లు, సమీకృత జిల్లా కార్యాలయ నిర్మాణానికి రూ.55కోట్లు మంజూరు కాగా పనులు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. రోడ్డు వసతి లేని గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కోసం రూ.56.2కోట్లు మంజూరుచేసినట్లు వివరించారు. ఎస్సీ అభివృద్ధిశాఖ ద్వారా 818మంది విద్యార్థులకు రూ.75.12లక్షల పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందించామని, స్టడీ సర్కిల్ ద్వారా 1,092మందికి శిక్షణ అందించడంతో 165మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని గుర్తుచేశారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 2,820మంది విద్యార్థులకు రూ.194.67లక్షలు పోస్టు మెట్రిక్ ఉపకారవేతనాలు మంజూరుచేసినట్లు చెప్పారు. 133 ఆశ్రమ పాఠశాలల్లో 33,071మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో మాట్లాడేందుకు స్పోకెన్ ఇంగ్లీస్ క్లబ్‌లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. పోలీసుశాఖ ద్వారా గంజాయి అరికట్టేందుకు కృషిచేస్తున్నామని 35 కేసుల్లో 74మందికి అరెస్టు చేసినట్లు వివరించారు. శాంతిభద్రతలను పర్యవేక్షించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-నస్పూర్

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంతో ఆర్థిక అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రభుత్వ సలహాదారు(ప్రొటోకాల్, పౌరసంబంధాలు) హర్కర వేణుగోపాల్‌రావు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని స్నేహలత గ్రామైక్య సంఘం-హాజీపూర్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా రూ.6 లక్షల రుణ సదుపాయంతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అన్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా మీ-సేవా కేంద్రంలో అదనంగా జిరాక్స్, లామినేషన్, స్టేషనరీ ఇతర సేవలు చేసుకోవచ్చుని, గ్రామ సంఘాలు, మహిళా సమాఖ్యల సభ్యులు తమ సంఘాల ఆడిటింగ్ ఎప్పటికప్పుడు చేసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాలు నిర్వహించే పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మహిళా క్యాంటీన్లతో పాటు పథకంలో పొందుపరిచిన అంశాలను వినియోగించుకోవాలని, పౌల్ట్రీ ఫామ్, చేపల ఫుడ్‌స్టాల్, డైరీ ఫామ్ నిర్వహణతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చుని, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డీసీపీ భాస్కర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, కలెక్టరేట్ ఏఓ పిన్న రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఓటర్ల విభజనపై అభ్యంతరాల స్వీకరణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ నూతన మున్సిపాలిటీలలో పూర్తయిన ఓటర్ల విభజనపై అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తెలిపారు. మున్సిపాలిటీ ఆవరణలో సిబ్బందితో కలిసి మాట్లాడుతూ పురపాలక పరిపాలన శాఖ రాష్ట్ర సంచాలకులు ఇచ్చిన ఆదేశాలతో నూతన మునిసిపాలిటీగా ఆసిఫాబాద్, జనకాపూర్, గొడవెల్లి గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా 20 వార్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఆసిఫాబాద్‌లో అంతర్భాగంగా ఉన్న రాజంపేట విడిపోతుందన్నారు. నూతన మున్సిపాలిటీ కోసం ఇప్పటికే ఓటర్ల జాబితాను విభజించినట్లు వివరించారు. అయితే పట్టణంతో పాటు జనకాపూర్ గొడవెల్లి రాజంపేట నివాసులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 20లోపు మున్సిపాలిటీలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | 16 ఆగస్టు, 2024 | www.navatelangana.com

పురుగులమందు తాగిన వ్యక్తి ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని సాయినగర్ తండాకు చెందిన జాదవ్ జ్ఞానేశ్వర్(35) పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబీకులు 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్‌లో నిర్మల్ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు ఈఎంపీ ప్రభాకర్ పైలెట్ సంతు జ్ఞానేశ్వర్ తెలిపారు.

ఇంజినీర్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ లైసెన్స్‌డ్ ఆర్కిటెక్ట్స్, ఇంజినీర్స్ అండ్ ఎల్‌టీపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు జగదీశ్వర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి అబ్దుల్ రబ్, సభ్యులు రాజు, ప్రకాశ్‌రావు, రాజేశ్వర్, శ్రీనివాస్, సయ్యద్ షాబీర్ అలీ, మిథున్, హిరాలాల్, విజయ్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


తాంసి

నవతెలంగాణ-తాంసి

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లలో మొదటగా ఎస్సైలు జెండాను ఎగురవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పీఏసీఎస్ కార్యాలయంలో సీఈఓ కేశవ్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రవీందర్ పశువైద్య కార్యాలయం పశువైద్యాధికారులు డాక్టర్‌లు శ్రీకాంత్, సుభాష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు శ్రావ్య, నిఖిల్‌రాజ్, విద్యావనరుల కార్యాలయంలో ఎంఈఓ శ్రీకాంత్, కస్తూరిబా వసతి గృహంలో ఎస్ఓ సౌజన్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయాలలో ఎంపీడీఓలు మోహన్ రెడ్డి, గోపాలకృష్ణ, తహసీల్దార్ కార్యాలయాల్లో లక్ష్మి, సత్యనారాయణ, వివిధ కుల సంఘాల వివిధ పార్టీలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు కన్వీనర్లు కులసంఘ బాధ్యులు ఎగురవేశారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పూర వీధుల్లో త్రివర్ణ పథకాలను చేత పట్టుకొని జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఆదిలాబాద్‌టౌన్ : బ్రిటిష్ బానిసత్వం నుంచి దేశాన్ని కాపాడి స్వతంత్ర్యం అందించిన వీరుల త్యాగలు ఎంతో గొప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు వారి ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారు ప్రాణాలర్పించి తెచ్చిన స్వాతంత్ర్యంలో నేడు స్వేచ్ఛయుతంగా జీవిస్తున్నామన్నారు. ప్రజలకు ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, శిక్షణ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోర్టులో ఆవరణలో..

పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోరాట యోధులు, స్వాతంత్ర్య ఉద్యమం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాం ప్రసాద్, ప్రమీల జైన్, దుర్గారాణి, మంజుల సూర్యవార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్, న్యాయవాదులు, పీపీలు పాల్గొన్నారు.

ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో...

భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాల నడుమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరించి, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, బి.సురేందర్ రెడ్డి, ప్రకాష్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సీసీ దుర్గం శ్రీనివాస్, సీఐలు ఎస్సైలు సిబ్బంది, రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ...

ఎంతో మంది త్యాగధనుల వల్ల సిద్ధించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రపంచ దేశాల్లో ఆదర్శంగా భారత దేశం ఎదిగిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. స్వాతంత్ర్య దినత్సోవం సందర్భంగా అంబేద్కర్ చౌక్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల చిత్రపటంతో పాటు అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ బ్రిటిష్ బానిసత్వం నుంచి దేశాన్ని కాపాడేందుకు ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోయారన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో త్యాగధనుల ఆశయల సాధన దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలన సాగిస్తున్నారన్నారు. ప్రపంచంలో జరుగుతున్న మార్పులను గుర్తిస్తూనే దేశ రక్షణ కోసం నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు బ్రహ్మానంద్, ఆకుల ప్రవీణ్, ధోని జ్యోతి, సునంద రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.


లోకేశ్వరం

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో...

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి జోగు రామన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అమరవీరులను స్మరించుకోవడం మన కర్తవ్యమని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రజాసేవ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో...

సీపీఐ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ పాషా, కట్ట కృష్ణస్వామి, అమీనా బేగం, గణపతి, బెజ్జంకి నర్సింగ్, అరుణ్ కుమార్, కృష్ణవేణి, షబాన, సంగీత పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో...

టీడీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను పార్టీ నాయకులు అల్లూరి రాజారెడ్డి ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఏంఐఎం ఆధ్వర్యంలో..

ఎంఐఎం ఆధ్వర్యంలో 15ఆగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బొక్కలగూడలోని పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు నజీర్ అహ్మద్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో...

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతి విద్యార్థి జాతీయ సమైక్యతను, దేశభక్తిని కలిగి ఉండాలని, విద్యార్థులు అందరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని విద్యలో రాణించి మంచి పౌరులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, రఘు, అధ్యాపకులు, ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్సీసీ ఆధ్వర్యంలో క్యాడెట్ల ర్యాలీ...

ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా పట్టణంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు గురువారం ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి మొదలైన ర్యాలీ స్టేడియం వద్ద ఎన్సీసీ బెటాలియన్ ర్యాలీలో కలిసి కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా కొనసాగింది. ర్యాలీలో క్యాడెట్లు జాతీయ జెండాలతో దేశభక్తి నినాదాలు చేస్తూ, ముందుకు సాగారు. అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్సీసీ బెటాలియన్ అధికారులు కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ బాధ్యులు పసుల వేణు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్, సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న, ఆరేపల్లి గణేష్, పోతరాజు శ్రీకాంత్, సూర్యవంశీ అర్జున్ రెంజర్ల, రాజు డి కె మధుకర్, కాంబ్లె శ్రీను, మోరే దీపక్, తారుడి హన్మంతు, సాకిపెల్లి దేవన్న, ప్రశాంత్, విద్యార్థి సంఘ నాయకులు ప్రణయ్, సుశాంత్, ఆదిత్య, వాసన్, నిశాంత్, గణేశ్ పాల్గొన్నారు.

బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో...

బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మసూద్ చౌక్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా రియల్ ఎస్టేట్ అధ్యక్షులు ఎండీ ముజాహిద్ హాజరై జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పాలకొండ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ మమ్మద్ ఆసిఫ్ అలీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాగ్మారే దమ్మ క్రాంతి, మోహిద్ అహ్మద్, మహమ్మద్ ఇర్షాద్ నాజిన్ ఖాన్, సిహెచ్ గోపాల్ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన మాజీ డీసీసీ...

పట్టణంలోని సీఆర్ఆర్ నివాసం వద్ద గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ పాల్గొని జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే పట్టణంలోని అంబేద్కర్, గాంధీ, చాచా నెహ్రూ, విగ్రహలకు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అల్లూరి సంజీవ్‌రెడ్డి, కౌన్సిలర్ అంబకంటి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు మహిళా నాయకురాళ్లు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

లోకేశ్వరం : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీ కార్యాలయాలతో పాటు పలు సంఘాల నాయకులు కూడా జాతీయ జెండాలను ఎగురవేశారు. ముందుగా భారతమాత, స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. పలు పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.


ఆదిలాబాద్ టౌన్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో...


ఆదిలాబాద్ టౌన్: ఆర్ట్స్ కాలేజీలో...


ఆదిలాబాద్ టౌన్: ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో...


ఆదిలాబాద్ టౌన్: బీఆర్ఎస్ కార్యాలయంలో...


ఆదిలాబాద్ టౌన్: బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో...

హోండా ఆధ్వర్యంలో స్మార్ట్ వర్క్ షాప్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని శ్రీ మహలక్ష్మీ హోండా షోరూం ఆధ్వర్యంలో తమ సర్వీస్ సెంటర్‌నీ స్మార్ట్ వర్క్ షాప్‌గా అప్‌గ్రేడ్ చేశారు. ఇటువంటి వర్క్ షాప్‌ను హోండా వినియోగదారులకి అందుబాటులోకి తీసుకురావడం పట్ల సంతోషంగా ఉందని సంస్థ డైరెక్టర్ నల్ల నకుల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజింగ్ డైరెక్టర్, జనరల్ మేనేజర్ కొంకటి శ్రావణ్ కుమార్, సర్వీస్ మేనేజర్ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు మెడల్స్ బహుకరించిన ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో 73 మంది పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మెడల్స్ బహుకరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం ఉత్తమ సేవలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 3 ఉత్తమ సేవ, 3 ఉత్కృష్ట సేవ, 2 అంత్రిక సేవ, 65 సేవ మెడల్స్ పొందిన పోలీస్ అధికారులకు ఎస్పీ మెడల్స్ బహూకరించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బోథ్

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సాకెర గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన జాదవ్ భారత్(50) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇద్దరు కూతుళ్ల పెండ్లికి, పంట పెట్టుబడికి చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది తన సొంత చెనులోనే పురుగులమందు తాగి పడుకున్నాడు. కుటుంబీకులకు అనుమానం రావడంతో ఫోన్ చేయగా ఫోన్ లేపాకపోవడంతో అనుమానం వచ్చి చెనుకు వెళ్లి చూసేసరికి స్పృహ తప్పి పడిపోయి ఉన్నాడు. వెంటనే బోథ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎంపీడీఓ, ఎస్సైకి ఉత్తమ సేవా పురస్కారం

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలానికి చెందిన పలువురు అధికారులకు జిల్లాస్థాయిలో ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మధ్యాహ్నం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మిని స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గేట్ టూ గేదర్ కార్యక్రమాలలో ఎస్పీ జానకి షర్మిల అందజేశారు. ఎంపీడీఓ సోలమన్ రాజ్, ఎస్సై సక్రియా నాయక్ ఉత్తమ సేవ అవార్డులు అందుకున్నారు.

కెనరా విద్యా జ్యోతి పథనాకి విద్యార్థుల ఎంపిక

నవ తెలంగాణ-లక్షెట్టిపేట

78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కెనరా బ్యాంకు లక్షెట్టిపేట శాఖ వారు పట్టణంలోని జడ్పీఎస్‌హెచ్‌లో ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంకు విద్యా జ్యోతి స్కాలర్షిప్‌కు మెరిట్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఐదు నుంచి ఏడవ తరగతి వరకు రూ.మూడు వేల, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి రూ.ఐదు వేల వరకు స్కాలర్షిప్ ఇచ్చినట్లు లక్షెట్టిపేట కెనరా బ్యాంక్ మేనేజర్ గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, కెనరా బ్యాంకు ఉద్యోగులు మేనేజర్ గోవిందరావు, వివేక్ పీటర్, కాంద్రపు వెంకటేష్, పెట్టెం నరేష్ పాల్గొన్నారు.

దొంగతనం చేసిన నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని అశోక హోటల్ సమీపంలోని ఈ నెల 8న జియో సెల్ టవర్ రూటర్ దొంగిలించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. బీహార్‌కు చెందిన హేశామోద్దీన్ అనే దొంగను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ తెలిపారు. నిందితుడు వ్యసనాలకు అలవాటుపడి ఈజీగా డబ్బు సంపాదించాలని సెల్ టవర్లలో ప్రయివేట్ టెక్నీకల్‌గా పని చేసేవాడు. వచ్చిన జీతం చాలకపోవడంతో తనకు వృత్తిలో నైపుణ్యం ఉండటంతో సెల్ టవర్ రూటర్‌లను దొంగిలించి ఇక్కడ అమ్మితే దొరికిపోతనని వాటిని బీహార్‌లో అమ్మితే సుమారు రూ.50 వేల వరకు డబ్బులు వస్తాయని దొంగతనం చేశాడు. లక్షెట్టిపేట పట్టణంలో ఆంధ్రబోర్‌లో పోలీసులు గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు ఆప్రాంతంలో అనుమానాస్పదంగా అక్కడ తిరుగుతుండగా పట్టుకొని విచారించగా దొంగతనం చేసింది తానే అని ఒప్పుకున్నాడు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఎంపీకి వినతి

నవతెలంగాణ-సిరికొండ



మండల కేంద్రం నుంచి వాయిపెట్ వెళ్లే రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆయా గ్రామాల గిరిజనులు గురువారం జిల్లా కేంద్రంలో ఎంపీ నగేష్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిందని అన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే అత్యవసర పరిస్థితుల్లో కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని వాపోయారు. అలాగే త్రిఫేజ్ కరెంట్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మారుతి, బిక్కు, గంగాధర్, గంగాసాగర్, ఉత్తం పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని తమ ఇంటి పార్టీగా ఆశీర్వదిస్తారని, కాంగ్రెస్ మోసాలే అందుకు నిదర్శనమని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యంకానీ హామీలతో మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను విస్మరించిందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అలాగే ప్రజా సమస్యలపై పోరాడేందుకు సన్నద్ధామావ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ అందిస్తామని చెప్పి, రైతులను మోసం చేయడమే కాకుండా 40శాతం రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలతో పాటు రైతుల పక్షాన పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. మరోసారి మోసపూరిత హామీలతో ప్రజల్లోకి ఓట్లు అడిగేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సంక్షేమ పథకాలకు ఇంటింటికి అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. సమావేశంలో రోకండ్ల రమేష్, గండ్రత్ రమేష్, మెట్టు ప్రహ్లాద్, నర్సింగ్ రావు, సాజిదోద్దీన్, పట్టణ అధ్యక్షులు అజయ్, నారాయణ, బొడగం మమత, పార్విన్ ఫెరోజ్, సలీమ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రిమ్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌ను కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటలకు రిమ్స్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫ్లోర్‌లలో ఉన్న బ్లడ్ బ్యాంక్, పిల్లల వార్డు, ఫిమేల్ మెడికల్ వార్డ్, ఆర్ఓ ప్లాంట్, ఐసోలేషన్ వార్డ్, పిడియాట్రిక్, ఐసీయూ, జనరల్ వార్డ్, బ్లడ్ టెస్ట్ గది, ప్రతీ వార్డులలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ కేసులపై ఆరాతీశారు. ప్రతీ వార్డులో ఉన్న పేషంట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆస్పత్రిలో డెంగ్యూ కిట్‌లు, ఆర్‌డీఎస్ తగినంత ఉన్నాయా, రోజుకు ఎన్ని టెస్ట్‌లు నిర్వహిస్తున్నారని ఫార్మసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ ఆస్పత్రిలో ఐసీయూ వార్డ్, ఫార్మసీ, హాజరు రిజిస్టర్, ఫార్మసీలో మందుల నిల్వ ఉన్నాయా లేదాని ఆరా తీశారు.వార్డులను సందర్శించి రోగులను పరామర్శించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆస్పత్రి సిబ్బంది వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతీ రిజిష్టర్ క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు రాబట్టారు. కొన్ని సక్రమంగా పాటించకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియ, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
శుక్రవారం | 16 ఆగస్టు, 2024 | www.navatelangana.com

సమస్యల సాధన కోసం పాదయాత్ర

నవతెలంగాణ-తిర్యాణి



మండల ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి మండలం నుండి సీఎం క్యాంపు కార్యాలయం వరకు పెందోర్ ధర్ము పాదయాత్ర చేపట్టాడు. మండల సమస్యలను, అంతర్గత రోడ్లను తదితర రోడ్ల అనుసంధానం గురించి అలాగే ఎన్టీఆర్ సాగర్ చలిమెలవాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువులను పునరుద్ధరించి రైతులకు వ్యవసాయానికి నీటి సౌకర్యం రెండు విడుతలుగా అందించాలని, రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమన్నారు. మండలంలోని సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరుగుతుందన్నారు. ఆయన పోరాటానికి పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బొమ్మగోని శంకర్ గౌడ్, బీజేపీ మండలాధ్యక్షుడు పులి వెంకటేశ్ మద్దతు తెలిపారు. అదే విధంగా ఆదివాసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంస్కృతి పరిరక్షణ సమితి అధ్యక్షులు కోట్నక ప్రవీణ్, ఆటో యూనియన్ నాయకులు లింగమూర్తి గౌడ్ కొద్ది దూరం వరకు పాదయాత్ర చేపట్టి సంఘీభావం ప్రకటించారు.

రహదారి ఇలా.. నడిచేదేలా..?

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రహదారిపై మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచి గ్రామస్తులు నడిచే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి మండలంలోని బాబాపూర్ ఎస్సీ కాలనీలో ఏర్పడుతోంది. గురువారం కురిసిన వర్షానికి ఎస్సీ కాలనీ వైపు వెళ్లే దారిలో మోకాళ్ల లోతు నీరు ఉండి చెరువును తలపిస్తోంది. దీనితో విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అలాగే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన ఎర్త్ వైర్ నీటిలో ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా


కాగజ్‌నగర్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డులు, ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తన నివాసంతో పాటు ప్రజా కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, లారీ చౌరస్తా, నౌగాం బస్తీ, తెలంగాణ తల్లి చౌరస్తాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఆవిష్కరించారు. స్థానిక రాజీవ్ చౌక్‌తో పాటు విజయబస్తీ చౌరస్తాలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి శ్రీనివాస్, కాపువాడలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల ఉద్యోగులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సంఘం అధ్యక్షులు ఎం జయదేవ్ అబ్రహం జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ద్వారకానగర్‌లో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్ జెండాను ఆవిష్కరించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తుల వేషధారణలతో నిర్వహించిన కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కాగజ్‌నగర్ మండలం జీడిచేను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ స్వయంగా తానే గాంధీ వేషధారణతో విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టారు.

సిర్పూర్(టి) : స్వాతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు, జూనియర్ సివిల్ కోర్ట్, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో న్యాయమూర్తి అజయ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కార్యాలయంలో సత్యనారాయణ, పోలీస్ స్టేషన్లో ఎస్సై దీకొండ రమేష్, వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మువ్వెనల జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర కళాశాల విద్యార్థినులు, ప్రభుత్వ ఆశ్రమ హై స్కూల్ బాలికలు చదువుకు సంబంధించి పరిస్థితిని తెలిపే విధంగా చేసిన పాట అందర్నీ ఆకట్టుకుంది. సర్కార్ బడి విలువ తెలిసేలా స్థానిక బాలికల పాఠశాల విద్యార్థినులు, సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ బాలికల హాస్టల్ విద్యార్థినులు దేశభక్తి గీతాలపై, కాగజ్‌నగర్ ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న నృత్యాలైన మణిపురి, భరతనాట్యం, మార్షల్ ఆర్ట్స్, గుజరాతీ, బొంగ్డా, మలయాళీ, తెలంగాణ కు చెందిన నృత్యాలు చేసి అందరి మనసులు ఆకట్టుకున్నారు.

మండల బంద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-రెబ్బెన

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగినను నిరసిస్తూ శనివారం మండల బంద్‌కు పిలుపునిస్తున్నామని హిందూ ఉత్సవ సమితి నాయకులు తెలిపారు. సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో సమావేశంలో శనివారం ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. శనివారంలో వ్యాపారస్తులు స్వచ్ఛంగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు గోలెం తిరుపతి, వేముర్ల సంతోష్, పెసరు మదనయ్య, బొమ్మినేని సత్యనారాయణ, మొగులూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనవత్వం చాటిన ఆటో యూనియన్

నవతెలంగాణ-రెబ్బెన

మన తోటి డ్రైవర్ టెంట్ తిరుపతి అనారోగ్యంతో మంచిర్యాల్ సిటీ న్యూరో హాస్పటల్లో రెండు రోజుల క్రితం నుండి చికిత్స పొందుతున్నాడు. ఆటో యూనియన్ తరపున ఆటో యూనియన్ అధ్యక్షులు రూ.5000 కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భార్యాభర్తల మధ్య గొడవతో వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వావుదాం గ్రామానికి చెందిన కుర్సింగ ఆత్మరామ్ (30)కు ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు గతంలో అనారోగ్యంతో మరణించాడు. ఈ బాధతో ఆయన మద్యానికి బానిస అయ్యాడు. ఇదే క్రమంలో బుధవారం చిన్న కుమారుని తీసుకొని బైక్‌పై జిల్లా కేంద్రానికి వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో గ్రామ సమీపంలో అదుపుతప్పి పడిపోయారు. కుమారునికి స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరు ఇంటికి వెళ్ళగానే భార్య రుక్మిణి మద్యం తాగి బైక్ నడిపి కుమారున్ని కింద పడేసావంటూ మందలించింది. దీనితో ఆత్మారాం పురుగులమందు తాగాడు. తర్వాత గుర్తించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకువచ్చేలోపు చనిపోయాడు. భార్య రుక్మిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అమరుల స్ఫూర్తితో అభివృద్ధి వైపు సాగుదాం

- జల్, జంగల్, జమీన్ నినాదంతో అభివృద్ధి
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్


స్వాతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న శాసనమండలి డిప్యూటి చైర్మెన్ బండ ప్రకాష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారని వారి స్ఫూర్తితో అభివృద్ధి కోసం ముందుకు సాగుదామని, జల్, జంగల్, జమీన్ నినాదంతో స్వయంపాలన కోసం కృషి చేసిన భీమ్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆయనే మార్గదర్శకుడని ఆయన పుట్టిన గడ్డలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొనే అదృష్టం రావడం సంతోషంగా ఉందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధ్యక్షతన నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఏఎస్పీ ప్రభాకర్ రావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి, గౌరవ వందన స్వీకరించి జిల్లా అభివృద్ధిని ఆవిష్కరిస్తూ జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన కుమురం భీం పుట్టిన గడ్డలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి వచ్చిన 48 గంటల నుండి హామీలు నెరవేర్చే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత రవాణా అందజేస్తుండగా జిల్లాల్లో ఇప్పటివరకు 54 లక్షల మంది మహిళలు పథకాన్ని వినియోగించుకున్నట్లు తెలిపారు. గ్యాస్ సబ్సిడీ ద్వారా జిల్లాలో 74,000 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. గృహజ్యోతి పథకంతో 69,377 జీరో బిల్లులు ఇచ్చినట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే విడతలో పెద్ద మొత్తంలో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడమే కాకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందన్నారు. దీనిలో జిల్లాలోని 35864 రైతులు లబ్ధి పొందుతుండగా రూ.272 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు పంపిణీ చేస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ కంపెనీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకంతో జిల్లాలో 739 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో 48 కళాశాలలో 10404 మంది విద్యార్థులు చదువుతున్నారని గత పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమన్నారు. జిల్లాలో వైద్య సేవలు మెరుగుపరిచేందుకు 330 పడకల ఆస్పత్రి నిర్మాణం చివరి దశలో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగుల కోసం తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా 134 రకాల రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా వివిధ సంక్షేమ శాఖ ద్వారా పేద ప్రజల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత కోసం జిల్లాలో విరివిగా మొక్కలు నాటుతున్నట్లు వివరించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న జిల్లాకు చెందిన స్వాతంత్ర సమరయోధుడిని సన్మానించారు. అనంతరం జిల్లాలోని 135 మంది ఉత్తములకు అవార్డుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న ఎంపీడీఓ


కెరమెరి : అవార్డు అందుకుంటున్న ఎంపీడీఓ

నవతెలంగాణ-కెరమెరి

జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో లెజిస్లేటివ్ కౌన్సిల్ బండ ప్రకాష్, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎమ్మెల్యే కోవలక్ష్మి చేతులమీదుగా ఎంపీడీఓ అంజత్ పాషా ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రశంశ పత్రాన్ని అందుకున్న నేపథ్యంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శాలువతో సన్మానించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ ఉత్తమ సేవా ప్రశంశ పత్రాన్ని ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ ఏపీఓ సతీష్, తహసీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ శ్రీనివాస్‌కు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు వచ్చింది. జిల్లాకేంద్రంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి బండ ప్రకాష్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

వాంకిడి : ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన గ్రంథాలయ అధికారి సదానందం అవార్డును అందుకున్నారు. 78వ స్వాంతత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధికారులు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన గ్రంథాలయ అధికారి సదానందం ఉత్తమ పురస్కారం తీసుకున్నారు.


వాంకిడి : అవార్డు తీసుకుంటున్న గ్రంథాలయ అధికారి సదానందం


పెంచికల్‌పెట్ : అవార్డు తీసుకుంటున్న ఏపీఓ

అలరించిన స్టాల్స్, శకటాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ఏర్పాటు చేసిన స్టాల్స్, శకటాలు అలరించాయి. స్టాల్స్ ఏర్పాటోలో భాగంగా పాఠశాల విద్యాశాఖ, సఖి సెంటర్, అంగన్‌వాడీ కేంద్రం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా అటవీ శాఖ, జిల్లా పౌర సరఫరాల శాఖ, ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ, మత్స్య శాఖ, జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ, ఇంటింటా ఇన్నోవేటర్‌ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. విద్యాశాఖ అభివృద్ధి పనులను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ వివరించగా, అటవీశాఖ అభివృద్ధి పనులు కాగజ్‌నగర్ ఇన్‌చార్జి ఎఫ్‌డీఓ అప్పలకొండ, డీఆర్డీఓ స్టాల్స్ ఆ శాఖ అధికారి దత్తరాం, మహిళా శిశుసంక్షేమ శాఖ అభివృద్ధి పనులను భాస్కర్, పరిశ్రమ శాఖ పనులను అశోక్, పశుసంవర్ధక పనులను సురేష్ వివరించారు.

శకటాల ఏర్పాటు

మహాలక్ష్మి పథకాన్ని సూచిస్తూ ఆర్టీసీ అధికారులు శకటానికి ఏర్పాటు చేయగా వైద్య సేవలను సూచిస్తూ 108, 102, ఆర్‌బీఎస్‌కే, ఆలన, అవ్వాల్, రాజీవ్, ఆరోగ్యశ్రీ, సంచార వైద్య వాహనంతో పాటు, పశువైద్యశాల 1962, ఫైర్ ఇంజన్ శకటాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు గురువారం బహుమతులు అందించారు. 'కనిపించే దేవుళ్లు తల్లిదండ్రులు-వారి కంట కన్నీళ్లు రానివ్వద్దు' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మొదటి రెండు స్థానాలు సాధించిన సిండె నందిని, రౌతు అలేఖ్యతో పాటు కాగజ్‌నగర్ కేజీబీవీలో పదో తరగతిలో 9.5 జీపీఏ సాధించిన జి గంగారాణి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ప్రియాంక, యు లావణ్య, ఎస్ లావణ్యలకు మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, కేజీబీవీ స్పెషల్ అధికారి రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నేడు జిల్లా కేంద్రంలో ఇచ్చిన బందుకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతి ఒక్కరు బందుకు సహకరించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ఆంజనేయులు అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హింసాకండని ఖండిస్తూ నేడు ఆసిఫాబాద్ హిందూ పరిరక్షణ సమితి ఇచ్చిన బందు పిలుపుకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమం లో పద్మశాలి సంఘం నాయకులు కోమటిపిల్లి లింగయ్య, అనుమాండ్ల శ్రీకాంత్, అల్లే శ్రీకాంత్, వనం మధుకర్, ఆవిడపు ప్రణయ్, జంజిరాల సంజీవ్, బొద్దున చందు, పొన్న తిరుపతి, అన్నం అంజయ్య, ఇరుకుల్ల సునీల్, పవన్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : బంగ్లాదేశ్‌లో హిందువులపై మరియు హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు వివిధ హిందూ సంఘాల నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వ్యాపారసంస్థలు, విద్యాసంస్థలు ఈ బంద్‌ను శాంతియుతంగా నిర్వహించి తమకు సహకరించాలని వారు కోరారు.

అవార్డు గ్రహీతలు స్ఫూర్తి ప్రదాతలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని పరేడ్ గ్రౌండ్స్‌లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధ్యక్షతన నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖలో పనిచేస్తున్న ఉత్తమ అధికారులు 135 మందికి వేడుకల ముఖ్యఅతిథి రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అవార్డులు ప్రధానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో

రెవెన్యూ విభాగంలో ముసవీర్ హుస్సేన్, రాజు, దుర్గం దేవేందర్, ప్రేంకిరణ్, ప్రవీణ్, చిన్ను, ఎస్.కిరణ్, జైరామ్, దుర్గం శ్రీనివాస్ ఉన్నారు. అగ్నిమాపక శాఖలో భీమేష్ (స్టేషన్ ఫైర్ ఆఫీసర్), శ్రీనివాస్ (లీడింగ్ ఫైర్ మాన్), ఎక్సైజ్ శాఖలో రవి (ఇన్స్‌పెక్టర్), మనోహర్ (సీనియర్ అసిస్టెంట్), ప్రణాళిక శాఖలో వెంకటేశ్వర్లు (డీఎస్ఓ), రాజేష్ (ఎఫ్‌టీ), రెవెన్యూ విభాగంలో పోచయ్య (డిప్యూటీ తహసీల్దార్), పౌర సంబంధాల శాఖలో రమేష్ (టైపిస్ట్), పవర్ మోహన్ నాయక్ (టీం లీడర్), సర్వే విభాగంలో సీహెచ్ శ్రీకాంత్ (డిప్యూటీ సర్వేయర్), మత్స్య శాఖలో తీగల నాగేష్ (మత్స్యకారుడు), ఏఎన్ఎంలు తులసి, మీనా, ఆశ వర్కర్లు విజయ, సుజాత, తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రిలో రిషిక రామ్ (మెడికల్ అధికారి), కుద్ర సంజీవ్ (డీఈఓ), సునీత (ఏఎన్ఎం), వెటర్నరీ విభాగంలో రియాజ్ (సీనియర్ అసిస్టెంట్), ఎస్సీ సంక్షేమ శాఖలో భాగ్యరాణి (హెచ్‌డబ్ల్యూఓ), సాయి దీపక్ (డీఈఓ), బీసీ సంక్షేమ శాఖ విభాగంలో యేసుమని (హెచ్‌డడబ్ల్యూఓ), పార్వతి (కుక్), గిరిజన సంక్షేమ శాఖలో ప్రదీప్ (రికార్డ్ అసిస్టెంట్), భూమ్ బాయ్(వాచ్‌మెన్), మునిసిపల్ విభాగంలో శంకర్ (సానిటరీ ఇన్స్‌పెక్టర్), ప్రేమ్ సాగర్ (పీహెచ్ వర్కర్), డి.రాజు ఏ.పైడి (జూనియర్ అసిస్టెంట్లు), అటవీ శాఖలో మక్సుద్ (సీనియర్ అసిస్టెంట్), ఎం.ప్రవీణ్ కుమార్ (డిప్యూటీ రేంజ్ అధికారి), గ్రామీణ అభివృద్ధి శాఖలో అమీర్ ఉస్మాని సతీష్ (ఏపీవోలు), మాన్కు (కంప్యూటర్ ఆపరేటర్), సెర్ప్‌లో సారయ్య (డీపీఎం), భూమక్క సుజాత (ఏపీఎంలు), స్వప్న (వీఓఏ), వెంకటేశ్వర (మండల సమాఖ్య), వ్యవసాయ శాఖలో సంకీర్తన, లక్ష్మీ, రాము (ఏఈఓలు), మిషన్ భగీరథ నరేష్ (ఏఈ), శ్రీనివాస్ (ఏఈఈ), బ్యాంకు విభాగంలో నందకష్ట, కిరణ్ బ్యాంక్ (మేనేజర్లు), పరిశ్రమల శాఖలో అంకులు (జూనియర్ అసిస్టెంట్), రహదారులు భవనాల శాఖలో నరేష్ (ఏఈఈ), పుష్ప (సీనియర్ అసిస్టెంట్), రవాణా శాఖలో రాజమల్లు (ఏఎంవీఐ), వాజిద్ (కానిస్టేబుల్), ఇరిగేషన్ విభాగంలో షేక్ అలీమ్, పోచమ్మ, విద్యాశాఖలో సీహెచ్.తిరుపతి (సీఆర్పీ), ప్రశాంత్ (ఎంఐఎస్ కోఆర్డినేటర్), ఇంటర్మీడియట్ విద్యలో ప్రభాకర్ (జేఎల్, జైనూర్), జిల్లా పరిషత్ విభాగంలో తోటజీ (సూపరింటెండెంట్), వేముల మల్లేష్(ఎంపీడీఓ), లింగయ్య, తిరుపతి (ఆఫీస్ సిబ్బంది), టీజీ ఆర్టీసీలో రవికుమార్ (మెకానిక్), దేవేంద్రకుమార్ (కండక్టర్), అన్వర్ ఖాన్ (డ్రైవర్), విద్యుత్ శాఖలో బాలాజీ, రంజిత్ (లైన్‌మెన్లు), శ్రీనివాస్ (ఏజీ), డైరీ విభాగంలో వెంకటేష్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో నిహారిక (ఏఈ) ఉన్నారు. పంచాయతీరాజ్ విభాగంలో శ్రీనివాస్ (ఎంపీడీఓ), సాగర్ (పీఏ), రాజేందర్, అనియడ్ పాషా (ఎంపీఓలు), కిరణ్ కుమార్, మనీష్, రాజేష్, రాజేశ్వరి, రాజు (పంచాయతీ సెక్రటరీలు), పురుషోత్తం (ఆఫీస్ సబర్డినేట్), కృషి విజ్ఞాన కేంద్ర విభాగంలో బాబుమియా, మహిళా శిశు సంక్షేమ శాఖలో లత, కర్నారెడ్డి (సూపర్‌వైజర్లు), సింధూర (అంగన్‌వాడీ), సత్యశీల(సఖి), ఫాతిమా పాఠశాలలో స్కూల్ బ్యాండ్‌తో పాటు ఇన్‌స్ట్రక్టర్లు ఉష, షంషీర్, తెలంగాణ ఇన్నోవేషన్ విభాగంలో నాగమణి, శంకర్, గౌతమ్ రాజ్ (ఈడీఎం) కిరణ్, చరణ్, శ్రీధర్, లవని, హర్షిత్ ఉన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను అభినందించి, అవార్డులతో బాధ్యత మరింత పెరిగిందని అతిథులు సూచించారు. మరింత పట్టుదలతో పని చేస్తు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో కీలకంగా వ్యవహరిస్తు మరింత మంచి పేరు సంపదించుకోవాలని ఉద్యోగులను సూచించారు.



ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని రెబనపల్లి పాఠశాలలో చెందిన 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అప్పుడు అటెండర్‌గా పని చేసిన శనిగారపు రాజలింగు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆయనకు రూ.12వేల ఆర్థిక సహాయం అందజేసి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పాఠశాలలో సేవలు అందించి పేదరికం వల్ల వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉండడం చాలా బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముత్యం నాగ వర్మ, అక్కల రాజన్న, చందనగిరి తిరుపతి, పింగిలి మల్లేష్, కొట్టే కిషన్, కాంద్రపు శ్రీనివాస్, పోరండ్ల తిరుపతి, గొర్ల సుధాకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు ఆట వస్తువుల పంపిణీ

నవతెలంగాణ-జైపూర్



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మిట్టపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ పిల్లలకు హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజకుమార్ ఆట వస్తువులు, కుర్చీలు పంపిణీ చేశారు. మిట్టపల్లి గ్రామానికి ఆయన పోలీస్ అధికారిగా హన్మకొండ జిల్లాలో పని చేస్తూ తన స్వంత గ్రామంలో తన వంతుగా ఆట వస్తువులతో పాటు కుర్చీలు పంపిణీ చేసినట్లు తెలిపారు. విధి నిర్వాహణలో ఉన్న ఆయన మిట్టపల్లి గ్రామానికి చెందిన తన బంధువుల ద్వార ఆట వస్తువులు సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కుమ్మరి శేఖర్, దుర్గం లింగయ్య, రాజలింగు పాల్గొన్నారు.

అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

- ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్
- కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





నస్పూర్ కలెక్టరేట్‌లో..

నవతెలంగాణ-నస్పూర్

అన్ని రంగాల్లో మంచిర్యాల జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దామని ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్‌రావు, గడ్డం వినోద్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలని లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకాలు ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు రూ.500 సిలిండర్ అందిస్తున్నామన్నారు. మహిళలకు ప్రతినెల రూ.2500 అందించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేసేందుకు కార్యచరణ రూపొందిచామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు బీమా, రైతు రుణమాఫీ, రైతులకు పంట బీమా పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేందుకు 900 ఎకరాలు డ్రిప్ లక్ష్యం కాగా 123 ఎకరాలకు పరిపాలన మధ్యలో పొందడం జరిగిందన్నారు. సహకార సంఘాల ద్వారా వారి ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులను పంపించడం జరుగుతుందన్నారు. జిల్లాలో భారీ మధ్యతరగ చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా దేశానికి సాగునీరు అందించడం జరుగుతుందని, కడం ఎత్తిపోతల పథకాల ద్వారా ఇతర చెరువుల కింద సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. జిల్లాలోని వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అంది అందజేశారు. అనంతరం శకటాలను, స్టాళ్లను సందర్శించి ఆస్తులు పంపిణీ చేవారు.



పట్టణంలో ఘనంగా వేడుకలు

నస్పూర్‌లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖతో కలిసి సీసీసీ కార్నర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ సేవలందించిన 16 మంది సిబ్బందికి కమిషనర్ చిట్యాల సతీష్ ప్రశంసా పత్రాలను అందజేశారు. శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాలో టీడీపీ నాయకులు తలారి రాజు కుంచె భూపతి, గరిగంటి శివతో కలిసి జాతీయ పథకాన్ని ఎగురవేశారు. నస్పూర్ కాలని, షిర్కే సెంటర్‌లలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవెని శంకర్, పట్టణ కార్యదర్శి మిర్యాల రాజేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేమనపల్లి : మండల కేంద్రంతో పాటు గ్రామాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు కె.రమేష్, ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వి.శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజేష్, నీల్వాయి పోలీస్‌స్టేషన్ ఆవరణలో శ్యామ్ పటేల్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేశం, ఐకేపీ కేంద్రంలో ఏపీఎం ఉమారాణి, వేమనపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నీల్వాయి కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ మయూరి జాతీయ జెండాను ఎగరవేశారు.

లక్షెట్టిపేట : పట్టణంలోని మున్సిపల్ ఎదుట మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి అసదుల్లా షరీఫ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వారుకు చెందిన పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

జన్నారం : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, విద్యా సంస్థలు, వివిధ పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజా మనోహర్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శశికళ, పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాజ వర్ధన్, ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ విజయ్ కుమార్ వివిధ కార్యాలయంల్లో అధికారులు జాతీ జెండాను ఎగురవేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మండలంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

దండేపల్లి : మండలంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్ సంస్థలు, వివిధ పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకం ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యారాణి, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి రవీందర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ కాసనగొట్టు లింగన్న, పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఉదయ్ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కాసిపేట : మండలంలో గురువారం స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గంగారాం, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ భోజన్న, విద్యా వనరుల కేంద్రంలో నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేష్, కాసిపేట, దేవాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, దేవాపూర్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ నీలా రాంచందర్, ముత్యంపల్లి, కాసిపేట, చిన్న ధర్మారం గ్రామ పంచాయతీల్లో డీఎల్పీఓ సఫ్దర్ అలీ, దేవాపూర్ యూనియన్ కార్యాలయం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్ఎంలు, కాసిపేట-1వ గని, 2 ఇంక్లైన్ గనుల వద్ద మేనేజర్లు, టీబీజీకేఎస్, ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జైపూర్: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల వారు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు కుల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపార, వర్తక సంఘాల వారు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వెంకటేశ్వర్లు స్థానిక ఎస్సై శ్రీధర్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీధర్ జెండాను ఆవిష్కరించారు.



దండేపల్లిలో..



లక్సెట్టిపేటలో..



జన్నారంలో..



జైపూర్‌లో..

గీతా కార్మికులకు భద్రతా పరికరాల పంపిణీ

- కార్మిక శిక్షణలో పాల్గొన్న అబ్కారీ అధికారులు



నవతెలంగాణ-హాజీపూర్

మండలం వేంపల్లి గ్రామంలో గురువారం మంచిర్యాల అబ్కారీ శాఖా ఆధ్వర్యంలో గౌడ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కాటమైయా సురక్షా కార్యక్రమంలో భాగంగాగౌడ కార్మికులకు శిక్షణ ఇచ్చారు. గౌడ కార్మికులు తమ కుల వృత్తిలో భాగంగా ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం కాటమైయా సురక్షా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మంచిర్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి కేజీ నందగోపాల్ ఈ సందర్భంగా గౌడ కార్మికులకు తెలియజేశారు. గౌడ కార్మికులు తమ వృత్తిలో ఉన్న సమయంలో ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలని కోరుకుంటూ భద్రత పరికరాలతో కూడి కిట్లను అందజేశారు. మంచిర్యాల అబ్కారీ సీఐ గురువయ్య, బెల్లంపల్లి సీఐ ఇంద్రప్రసాద్, చెన్నూర్ సీఐ హరి, లక్షెట్టిపేట అబ్కారీ సీఐ నర్సింహులు పాల్గొన్నారు.

పొలంలో నాట్లు వేసిన ఆత్రం సుగుణక్క



నవతెలంగాణ-జన్నారం

ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ ఎప్పుడూ బిజీబిజీగా గడిపే కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క రైతుల సమస్యలు తెలుసుకోవడానికి పొలంబాట పట్టారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొమ్ముగూడెంలో గురువారం పర్యటించిన ఆమె సాధారణ వ్యవసాయ కూలీలా మారి ఓ రైతు పొలంలో వరి నాట్లు వేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వయంగా వరి నారు పీకి పొలంలోకి దిగి నాటు వేశారు. గతంలో కూలీగా తాను కూడా మా గ్రామంలో నాటు వేశానని, పాఠశాలకు వెళ్లేటప్పుడు పొలం గట్టుపై నుంచి నడుచుకుంటూ వెళ్లే దాన్ని అని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులతోపాటు పలు అంశాలను రైతుల్ని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే రూ.లక్ష లోపు రుణమాఫీ చేయడం జరిగిందని గురువారం నుంచి రూ.2 లక్షలలోపు రుణమాఫీ చేయటం జరుగుతుందని అన్నారు. రుణమాఫీ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ సునీల్ జాదవ్, రైతులు ఆత్రం మారు పటేల్, అజ్మీర గోవింద్, మహిళా రైతులు మానుకు బాయి, గంగుబాయి, ఆత్రం జంగుబాయి, ఆత్రం స్వరూప ఉన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల అందజేత

నవతెలంగాణ-దండేపల్లి

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీఓ జేఆర్ ప్రసాద్, తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బొద్దుల భూములకు ఉత్తమ ప్రతిభ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో వారికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌లు అవార్డులు అందజేశారు. వారిని ప్రజాప్రతినిధులు అధికారులు అభినందించారు. తమ వృత్తిలో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్లాంటేషన్ మేనేజర్‌గా గుర్తింపు



నవతెలంగాణ-జైపూర్

మంచిర్యాల జిల్లా పరిధిలో అటవీ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న గోగు సురేష్ కుమార్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్లాంటేషన్ మేనేజర్‌గా గుర్తింపు లభించింది. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్లాంటేషన్ మేనేజర్‌గా విధుల నిర్వాహణలో మంచి పని తీరు గుర్తించిన అటవీ అభివృద్ధి సంస్థ ఈ అవార్డును ప్రకటించింది. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల నివారణ, వన్యప్రాణుల దాహర్తి తీర్చడం కోసం చేసిన కృషి ఫలితంగా సురేష్ కుమార్ అవార్డుకు ఎంపికయ్యారని డివిజనల్ మేనేజర్ శ్రావణి తెలిపారు. మంచిర్యాల జిల్లా నుంచి సురేష్ కుమార్‌కు అవార్డు దక్కడం ఆనందంగా ఉన్నదని సహ ఉద్యోగులు పేర్కొన్నారు.

నిరుపేద కుటుంబానికి అమ్మా ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-హాజీపూర్



మండలంలోని పెద్దంపేట్ గ్రామానికి చెందిన బొప్పు రాజవ్వ ఎల్లయ్య వృద్ధ దంపతులకు అమ్మా ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ చేయూతనందించిది. ఫౌండేషన్ కార్యదర్శి శ్రీమన్నారాయణ జన్మదినం సందర్భంగా రెండు నెలలకు సరి పడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కట్ట వెంకటేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, చెన్నమనేని భానుప్రసాద్, ఆకుల నవీన లక్ష్మణ్, కుమార స్వామి, శోభన, సురేష్, సుజాత పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటాను కేటాయించాలి

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణికి వచ్చిన లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు వాటాను కేటాయించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం అన్నారు. గురువారం ప్రభుత్వ సలహాదారు. వేణుగోపాల్, కనీస వేతనాల మండలి బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 2023-2024 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో వాటాను కేటాయించాలన్నారు. సింగరేణిలోని అన్ని విభాగాలలో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, ఈ కాంట్రాక్టు కార్మికుల శ్రమ వల్ల సింగరేణి యాజమాన్యానికి లాభాలు వస్తున్నాయని, ఒకే సంస్థలో ఒకే దగ్గర పక్కపక్కకు విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల్లో విపరీతమైన వ్యత్యాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి, కమిటీ సభ్యులు త్రిమూర్తులు, శ్రీను, సుధాకర్, రామన్న, రవి, సురేష్, శోభ, విజయ పాల్గొన్నారు.

సింగరేణిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జీఎం బి సంజీవరెడ్డి జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి సెక్యూరిటీ విభాగం వారి గౌరవ వందనాన్ని జనరల్ మేనేజర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రతి ఒక్కరు రక్షణతో ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని ఆ రక్షణను ఎల్లప్పుడూ మరవకుండా ఉండాలని సూచించారు. ఈ స్వాతంత్ర్య వేడుకలలో వివిధ గనులు విభాగాల నుంచి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల సింగరేణి హై స్కూల్ విద్యార్థులను, వివిధ విభాగాలలో ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన ఉద్యోగులను జనరల్ మేనేజర్ ఘనంగా సన్మానించారు.

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో..

శ్రీరాంపూర్ ఏరియా ఎస్సీఎంకేఎస్(బీఎంఎస్) ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడు శ్రీధర్‌రెడ్డి, బీఎంఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టెం లక్ష్మణ్ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని యూనియన్ ఆఫీస్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. హెచ్ఎంఎస్ ఏరియా కార్యదర్శి అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, ఉపరితల గనిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ టి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



నస్పూర్ సింగరేణిలో..

ఎస్టీపీపీలో ఘనంగా వేడుకలు

జైపూర్: ఎస్టీపీపీలో ఎస్టీపీపీ ఎగ్జిగ్యూటీవ్ డైరెక్టర్ రాజశేఖర్ 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్టీపీపీ అధికారులు, ఉద్యోగులతో కలిసి గురువారం జాతీయ జెండాను ఎగురవేశారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ నేతృత్వంలో రానున్న రోజుల్లో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగలమనే విశ్వాన్ని వ్యక్తం చేశారు. జైపూర్ ఎస్టీపీపీ దినదినాభివృద్ధితో ముందుకు దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ అందుకున్న అవార్డులను, జరుగుతున్న అభివృని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని శాలువాలతో ఘణంగా సన్మానించారు..

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో..

శ్రీరాంపూర్ ఏరియా పరిధి ఇందారం-1ఏ గని ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర చరిత్రలో మన భారత దేశంలో కార్మికులు తమ హక్కుల కోసం ఇంకా పోరాడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు హక్కులు పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.



నస్పూర్ సింగరేణిలో..



జైపూర్ ఎస్టీపీపీలో..



జైపూర్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | 16 ఆగస్టు, 2024 | www.navatelangana.com

బాధితునికి సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నియోజకవర్గంలోని రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన నాయిని ఉదయ్ కిరణ్‌కు సీఎం సహాయ నిధి మంజూరు కోసం రూ.రెండు లక్షలకు ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కోవలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఉదయ్ కిరణ్ బోన్ టీబీతో బాధపడుతున్నారని, ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, రెబ్బెన మండల నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈకి ఉత్తమ పురస్కారం

నవతెలంగాణ-లక్షెట్టిపేట



వరంగల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన మండల ఏఈ గణేష్ విద్యుత్ సంస్థ సీఎండీ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. తనకు మొదటి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గణేష్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పలువురికి ఉత్తమ పురస్కారాలు



నవతెలంగాణ-జన్నారం

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని పలువురు ప్రభుత్వ అధికారులు గురువారం ఉత్తమ పురాస్కారాలు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, కలెక్టర్ కుమార్ దీపక్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి, ఎస్ఐ గుండేటి రాజవర్ధన్, ఇంధన్‌పల్లి ఎఫ్ఆర్ఓ ఎండీ హఫీజోద్దీన్, రేండ్లగూడ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పురస్కారాలు అందుకున్నారు. అదేవిదంగా జన్నారం డివిజన్ పరిధిలోని ఎఫ్ఎస్ఓలు గోపికృష్ణ, శివకుమార్, ఎఫ్‌బీఓ మక్బుల్, సూపరింటెండెంట్ శమీయొద్దీన్, జూనియర్ అసిస్టెంట్ హజార్, అటెండర్ రియావుద్దీన్‌లు మంచిర్యాల జిల్లా ఎఫ్‌డీపీటీ చేతుల మీద ప్రశంస పత్రాలు అందుకున్నారు.

భారీ జాతీయ జెండాతో ర్యాలీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ భావం ఉట్టిపడేలా జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా గురువారం 160 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. పెద్ద మొత్తంలో పట్టణ ప్రజలు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కుమురం భీమ్ చౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ గాంధీ చౌక్, వివేకానంద చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా సాగింది.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలి మృతి

నవతెలంగాణ-హాజీపూర్

హాజీపూర్ గ్రామానికి చెందిన చిప్పకుర్తి పోషమ్మ(68) వృద్ధురాలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ కథనం మేరకు సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. వద్ధురాలు హాజీపూర్ లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద జాతీయ రహదారి దాటుతున్న సమయంలో ఓ కారు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో పోషమ్మకు తీవ్ర గాయాలు కాగా వెంటనే 108 ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు. నలుగురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి అల్లుడు మల్యాల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉత్తమ సేవలకు ఘన సన్మానం

నవతెలంగాణ-జన్నారం

భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జన్నారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కూకటికారి శివాజీ, ఆఫీస్ సబ్‌ఆర్డినేటర్ ఆత్మీరా సునీత ఉత్తమ సేవలు అందించినందుకు ఎంపీడీఓ శశికళ ఆధ్వర్యంలో వారిని శాలువా, పూలమాలతో సత్కరించారు. వారి సేవలు మండల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీందర్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జాడీ వెంకటస్వామి కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు గాను ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

ఘనంగా ఇంటింటా ఇన్నోవేటర్-2024 ప్రదర్శన

- రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ పిఆర్ మేనేజర్ వాణి బుద్ధవరపు

నవతెలంగాణ-నస్పూర్

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్-2024 కార్యక్రమానికి 560కి పైగా దరఖాస్తులు రాగా వాటిలో 170 ఆవిష్కరణలను ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆవిష్కర్తలకు అవార్డులు ప్రధానం చేసినట్లు రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్‌పిఆర్ మేనేజర్ వాణి బుద్ధవరపు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో 550కి పైగా జిల్లా అధికారులు, 3 వేలకుపైగా ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా సుస్థిర జీవనం, సహాయక సాంకేతికత, వ్యవసాయం, భద్రత వంటి రంగాలలో వినూత్న పరిష్కారాలను ప్రోత్సహించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాస్థాయి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించే అవకాశాన్ని 218 మందికి ఆవిష్కర్తలకు కల్పించడం జరిగిందని తెలిపారు.

పాఠశాలలో ప్రొఫెసర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి పోసి, మలిదశ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచారన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని నష్టాన్ని వివరిస్తూ, అన్ని వర్గాల ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించి, తెలంగాణ ప్రజల్లో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి నింపి, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా, అహింస యుత మార్గంలో, స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బెజ్జంకి రవీంద్ర, సంజీవరావు, డి. శేఖర్, బి.భీంరావు, రుబీనా, పాండురంగ, విద్యార్థులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా మురువంగా వేడుకలు

- జిల్లాలో ఘనంగా 78వ స్వాతంత్ర్య సంబరాలు





నవతెలంగాణ-ఆసిఫాబాద్

దేశానికి స్వతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీఓ లోకేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ మధుకర్, డీపీఆర్ఓ సంపత్, అధికారులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి ఎంవి రమేష్ జెండా ఆవిష్కరించగా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ అడ్వకేట్‌లు పాల్గొన్నారు. డీపీఓలో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించి పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉత్తములకు అవార్డుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జెండా ఆవిష్కరించగా సూపరింటెండెంట్ తోటజీ, ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, ఆర్డీఓ ఇతర నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, విశ్రాంత సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు కరుణాగౌడ్, చైతన్య కళాశాలలో మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, డీటీఓ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి రామచందర్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ లోకేశ్వర్ రావు, ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీనివాస్, అటవీ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ గోవింద్ సింగ్ సర్దార్, యాదవ సంఘ భవనం వద్ద మాజీ ఎంపీపీ మల్లికార్జున్, తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంల...

క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు నాయకులు సరస్వతి పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంతో పటు ఆయా గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునవర్ షరీఫ్, మండల కార్యాలయంలో ఎంపీడీఓ కోట ప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఇస్లావత్ నరేష్, త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, బింకారి నారాయణ, అధికారులు ఏపీఓ గోవర్ధన్ సింగ్, ఆర్ఐ జఫర్, జలంధర్, పంచాయతీ కార్యదర్శి ఆసిఫ్ అలీ పాల్గొన్నారు.

రెబ్బెన : మండల కేంద్రంలోని బీజేపీ మండల అధ్యక్షులు గోలెం తిరుపతి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాంబాబు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు పందిర్ల కనకయ్య, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. గోలేటిలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వడ్లూరి లింగయ్య జెండావిష్కరించారు.



రెబ్బెన

కౌటాల : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించుకున్నారు. పలు పాఠశాలలలో చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ, జీపీ కార్యాలయాల్లో ఎంపీడీఓ కోట ప్రసాద్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ముత్యం రమేష్ జెండా ఎగరవేసినారు. కార్యక్రమం పలువురు పాల్గొన్నారు.



వాంకిడి

రెబ్బెన : గోలేటి బస్టాండ్ వద్ద బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి, గౌతమ్ నగర్‌లో నేతకాని సంఘం అధ్యక్షులు దుర్గం వసంతరావు, జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శులు జగన్నాథ ఓదెలు, చేపూరి నవీన్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్ పాల్గొన్నారు. బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని జీఎం కార్యాలయం ఆవరణలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎం శ్రీనివాస్ మహనీయుల చిత్రపటాలకు విగ్రహానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ కార్మికులకు కుటుంబ సమేతంగా సన్మానించి జ్ఞాపిక బహుమతులను అందజేశారు. సింగరేణి హై స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ సెక్రటరీ ఎస్.తిరుపతి, ఎస్ఓ టు జీఎం మచ్చగిరి నరేందర్, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సెక్యూరిటీ ఆఫీసర్ వరప్రసాద్, సేవా సమితి సభ్యురాలు ఉమారాణి పాల్గొన్నారు.

తిర్యాణి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మల్లేష్, ఎంఆర్‌సీ కార్యాలయంలో వెంకటస్వామి, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం అంజయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి తిరుమలేశ్వర్, పశువైద్యశాలలో పశు వైద్యాధికారి శంకర్, బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శంకర్, అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, చెలిమల బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నాందేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వేణుమాధవ్ గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్, దేశ్ పాండే ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి మల్లేష్, వివిధ గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు, వివిధ పార్టీల కార్యాలయాల్లో నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

వాంకిడి : మండలకేంద్రంతో పాటు మండలంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీఓ కార్యాలయంలో నజ్రత్ ఉల్లాఖాన్, వ్యవసాయ కార్యాలయంలో మిలింద్‌కుమార్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ రెబిక, ప్రభుత్వ ఆస్పత్రిలో వినయ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మేనేజర్ కృష్ణ, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మణుకుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

బెజ్జూర్ : మండల కేంద్రంలో 78వ స్వాతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసల్దార్ భుమేశ్వర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరీ శంకర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై విక్రం, ఫారెస్ట్ కార్యాలయంలో రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ, సహకార సంఘంలో పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాల్లో జెండాలను ఎగరవేశారు. హై స్కూల్ విద్యార్థులు తెలంగాణ తల్లి, భారతమాత వేషాధారణలతో విద్యార్థులు ప్రధాన వీధిలో ప్రభాత భేరి నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మనోహర్ గౌడ్, టీపీసీసీ మెంబర్ హర్షద్ హుస్సేన్, కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీవర్ధన్, నాయకులు పుల్లూరు సతీష్, టి మహేష్, బషరత్ ఖాన్, సురేష్ గౌడ్, కొండ్ర జగ్గ గౌడ్, నరేందర్ గౌడ్, సకారం, జావిద్ అలీ, అన్సర్ హుస్సేన్, ఆయా పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దహెగాం : మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేందర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కందూరి రాజు, గ్రామీణ బ్యాంకులో మేనేజర్ నవీన్, సహకార బ్యాంకులో సీఈఓ బక్కయ్య, ఎంపీడీసీఎల్ కార్యాలయంలో ఏఈ రవీందర్, ప్రెస్‌క్లబ్ వద్ద అధ్యక్షుడు రామ్మోహన్‌తో పాటు ఆయా పార్టీల కార్యాలయాలు, వివిధ సముదాయాల వద్ద ఆయా వర్గాలకు చెందిన వారు జెండాలను ఆవిష్కరించారు. మండలకేంద్రంలోని సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

పెంచికల్‌పేట్ : మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అల్బర్ట్, పశు వైద్యశాలలో వైద్యాధికారి రాకేష్, పీహెచ్‌సీలో వైద్యాధికారి హర్షిన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కొమురయ్య, రైతువేదికలో ఏఈఓ లావణ్య, కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ కవిత, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ రమేష్‌బాబు, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఓ కోనయ్య, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మళ, ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు.



కెరమెరి : గురువారం మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎంపీడీఓ అంజత్ పాషా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గుంపుల విజయ్ కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఐకేపీలో ఏపీఎం జగదీశ్వర్, పీహెచ్‌సీలో డాక్టర్ క్రాంతి కిరణ్, జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి, సహకార బ్యాంకులో సీఈఓ విజయ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల మండల అధ్యక్షులు జాతీయ పతకావిష్కరణ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బ్లూమింగ్ బర్డ్ ప్రయివేటు పాఠశాల విద్యార్థులు ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, సూపరింటెండెంట్ సుధాకర్, మాజీ ఎంపీపీ, పెందూర్ మోతీరాం, మాజీ జడ్పీటీసీ సెడ్మకి ద్రుపత బాయి, మాజీ వైస్ ఎంపీపీ అబుల్ కలాం, వివిధ పార్టీల పార్టీ మండల అధ్యక్షులు కుసుం రావు, వేణు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొర్ల వెంకటేష్, నాయకులు ఇనూస్, ఉత్తంనాయక్, దండుగుల శ్రీనివాస్, కుతూబొద్దీన్, భీంరావు, గ్రామ పెద్దలు ఎల్లప్ప పాల్గొన్నారు.



దహెగాం



పెంచికల్‌పేట్



తిర్యాణి



కౌటాల



బెజ్జూర్



కెరమెరి

ఉత్తమ పోలీసులకు అవార్డుల ప్రదానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోలీస్ విభాగంలో ఉత్తమంగా పనిచేసిన జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ముఖ్యఅతిథి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అవార్డుల ప్రధానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డిఎస్పీలు సదయ్య, కరుణాకర్, సీఐలు సీహెచ్ రాణా ప్రతాప్, సతీష్, ఈ.రమేష్, ఆర్ఐ అంజన్న, ఎస్ఐపీ రాములు, ఆర్ఎస్ఐ రాజేష్, ఏఎస్ఐలు ఫసియుద్దీన్, హీరమాన్, ఏఆర్ ఎస్ఐ వెంకన్న, వివిధ విభాగాల కానిస్టేబుళ్ళు దుర్గాప్రసాద్, హరీష్, జి.మహేష్, వనిత, పి.మహేష్, సంపత్, శ్రవణ్ కుమార్, శ్రీలత, మధు, రమేష్, బాబు, రవీందర్, రజిత (డబ్ల్యూహెచ్‌సీ) శ్రీనివాస్(హెచ్‌జి) ఇంటెలిజెన్స్ విభాగంలో రమేష్, సంతోష్, సిఐడి విభాగంలో ఎస్సైలు తిరుపతి, శివాని రెడ్డి, ఏఆర్ ఎస్ఐ జమీల్ ఉన్నారు.



విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని తుంగేడ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం కె సత్తయ్య పుట్టినరోజు, ఉపాధ్యాయురాలు జి వనిత పెళ్లి రోజు సందర్భంగా పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీరాం, కాంగ్రెస్ యువ నాయకుడు పూదరి హరీష్, డోంగ్రి తిరుపతి, కిషోర్, పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణ, ఉపాధ్యాయుడు దుర్గం లింగయ్య పాల్గొన్నారు.

ఎందరో యోదుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎందరో సమరయోదులు తమ జీవితాన్ని త్యాగం చేసి స్వాతంత్ర్య సాధించారని రిటైర్డ్ ఎస్సై నూకల పండరి యాదవ్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని రిక్షకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య సమరయోదుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మువ్వన్నెల జెండాను ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త గౌరమ్మ, హెల్పర్ లక్ష్మీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | 16 ఆగస్టు, 2024 | www.navatelangana.com

ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు ప్రదానం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలానికి చెందిన కే.భాస్కర్‌కు ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికయ్యారు. గురువారం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను



ప్రజలకు చేరవేయుటలో సంతోషాన్ని కలిగించిందన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీ తనంతో పని చేసినప్పుడు అభివృద్ధి సాధ్య మౌతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు అధికారులు ప్రజల గుండెల్లో మిగిలి పోతారని హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు పొందడం ఒక వైపు సంతోషంతో పాటు తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

సొనాలలోని సవారీ షెడ్డు కొరకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామంలో సవారి బంగ్లా షెడ్డు కొరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ షెడ్డు నిర్మాణం కొరకు రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మెరకు సాయాన్ని సొనాల మాజీ సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, మాజీ వార్డు సభ్యుడు జీవన్, భోజరాజు, సొనాల గ్రామకమిటీ అధ్యక్షుడు మునీశ్వర్ సోమన్న, సంతోష్, శంకర్,లు డబ్బును సవారి బంగ్లా నిర్వాహకులు పరమేశ్వర్, రవికి అందించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



నవభారత నిర్మాణానికి కృషి

- అందరి సమన్వయంతో జిల్లాను అభివృద్ధి చేద్దాం
- 78వ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య



నవతెలంగాణ-నిర్మల్

నవభారత నిర్మాణాన్ని రూపొందించుటకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారంలో ముందుందని, అందరి సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీయం స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. నిర్మల్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో ఎన్నడు జరగని రీతిలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. జిల్లాలో రుణమాఫీ కింద 49వేల ఒక వంద 63 మంది రైతులకి రూ.372 కోట్లతో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక కోటి రెండు లక్షల 36వేల 25 మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. దీంతో మహిళలకు రూ. 40 కోట్ల 31 లక్షల 45 వేల 400 లబ్ధి చేకూరిందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి సొంత ఇంటి కల నిజం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలుపరుస్తుందన్నారు. ఒక్క సంవత్సరంలోనే 4లక్షల 50 వేల గృహాలు నిర్మించాలని తలపెట్టామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద కేవలం రూ.500కు వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఒక లక్ష 4 వేల 762 కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో అన్ని రకాల సదుపాయాలతో 100 మంది విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని, మొత్తం 77 మంది బోధన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ రేట్ స్థాయిలో వైద్యాన్ని అందించే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో 8 ప్రయివేట్ ఆస్పత్రుల్లో, 6 ప్రభుత్వ ఆత్రుల్లో 1720 మంది పేదలకు ఒక కోటి 80 లక్షల విలువైన వైద్య చికిత్సలు అందించడం జరిగిందని తెలిపారు. గృహజ్యోతి కింద జిల్లాలో ఇప్పటివరకు ఒక లక్ష 14 వేల కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉన్నవారికి జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మామడ మండలంలోని పోన్కల్ గ్రామ సమీపంలో గోదావరి నదిపై రూ. 671 కోట్లతో సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.400. 24 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేసి సాగునీటిని అందజేస్తామని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ చట్టం కింద ఇప్పటి వరకు రూ.49 లక్షల 89 వేల పని దినాలు కల్పించి, జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లవేళలా అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్న పోలీసు యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. నిర్మల్ జిల్లా ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు అందరు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమంగా విధులు నిర్వహిస్తున్న, సామాజిక సేవలు నిర్వహిస్తున్న వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ డా.జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాలు, స్టాళ్లు...

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ప్రభుత్వ శాఖలకు సంబంధించిన శకటాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, వైద్య ఆరోగ్యశాఖలతో పాటు, 108, 102, ఆలన, అనీమియా సే నిర్మల్ ముక్తి, జిల్లా పంచాయతీ కార్యాలయం, పంచాయతీరాజ్, అగ్నిమాపక సిబ్బంది శాఖటాలు ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ శాఖలకు సంబంధించిన స్టాళ్ల సైతం అబ్బుర పరిచాయి. వీటిని అక్కడికి వచ్చిన విద్యార్థులు, ప్రజలు, అధికారులు తిలకించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వాళ్ల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.. విన్నర్‌గా హై స్కూల్, భైంసాకు చెందిన వికాస్ స్కూల్, సోఫీనగర్‌లోని గురుకుల పాఠశాల, కళాశాల రాంనగర్‌కు చెందిన ప్రభుత్వ పాఠశాల, విజయ స్కూల్, ఎస్సార్ హై స్కూల్, దీక్ష జూనియర్ కళాశాల, ఎస్వీఎస్ స్కూల్ తో పాటు పలు పాఠశాలల విద్యార్థులు చేసిన సాంప్రదాయ నృత్యాలు, దేశభక్తి అందరిని అలరించాయి.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జీ తహసీల్దార్ ఉపేందర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జీ ఎంపీడీఓ రవీందర్, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు ఆశీల దత్తు, ఆయా పార్టీల కార్యాలయాల్లో పార్టీల అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేశారు.

ఇంద్రవెల్లి : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కే.భాస్కర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మెంగు ప్రవీణ్, మార్కెట్, అటవీ శాఖ కార్యాలయంలో సెక్రటరీ శ్రీనివాస్, సంతోష్, స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై దుబ్బాక సునీల్, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు సొన్ కాంబ్లె మనోహర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్‌కు పోలీసులు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎంపీడీఓ కే.భాస్కర్, తహసీల్దార్ మెంగు ప్రవీణ్‌కు ఉత్తమ అధికారులుగా అవార్డు రావడంతో జిల్లా కేంద్రంలో కలెక్టర్ రాజర్షిషా చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.

నార్నూర్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో జాతీయ మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో కళాశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని గాంధీచౌక్‌తో పాటు ఎంపీడీఓ కార్యాలయంలో డీఎల్పీఓ గంగాధర్, ఎంపీడీఓ జవహర్‌లాల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజలింగం, డీటీ అమృత్‌లాల్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం రమేష్, పీహెచ్‌సీలో డాక్టర్ రాంబాబు, వ్యవసాయ శాఖలో రమేష్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ శారద జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీఓ జాదవ్ సురేష్, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ ఆడే, సీఓ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్ వివిధ శాఖల కార్యాలయ సిబ్బంది మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ఉన్నారు.

జైనథ్ : మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీఓ రాఘువేంద్రనాథ్, ఏఓ వివేక్, మండల నాయకులు పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంతో పాటు సొనాల, కౌట(బి), ధన్నూర్(బి) పొచ్చెర, మర్లపల్లి, చింతల్ బోరి, ఆయా గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, అలాగే ఆయా కార్యాలయాల్లో జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

భైంసా : భైంసా పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భైంసా ఏరియా ఆస్పత్రిలో, ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ అవినాష్ కుమార్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కోమల్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జాబిర్ అహ్మద్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, వివిధ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఆయా పాఠశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో అంతటా స్వాతంత్ర్య దినోత్సవ సందడి కనిపించింది.

బజార్‌హత్నూర్ : మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని, కార్యాలయాల్లో గ్రామపంచాయతీల్లో, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, మాజీ ఎంపీపీ జయశ్రీ, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, తహసీల్దార్ శంకర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఓ ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు.

కుభీర్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మోహన్ సింగ్, విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ చంద్రకాంత్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవీందర్, వ్యవసాయ సహకార సంఘంలో చైర్మెన్ గంగా చరణ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి గంగన్న మండలంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలలో జెండాను సంబంధించిన అధికారులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, నాయకులు బషీర్, మాజీ వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనిల్, కందుర్ సంతోష్, బీజేపీ నాయకులు ఏశాల దత్త్రాత్రి ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గురువారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను తహసీల్దార్ ఎస్‌కే కలీం ఎగరవేశారు. పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ సాబ్లె కిషోర్ చేతుల మీదుగా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలోని ఎంపీడీఓ రాజ్‌వీర్, ఎంపీఓ లక్ష్మణ్, ఆర్ఐ నాగవరం, ఏపీఎం ఉత్తం, ఏపీఓ వసంత్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తలమడుగు : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రాజమోహన్, మండలాభివృద్ధి అధికారి శేఖర్, పశువైద్యాధికారి దూద్‌రాం, ఏఓ మహేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నరేష్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కైసర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రావు, సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ ముడుపు దామోదర్‌రెడ్డి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్, అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్, ఆ సంఘ నాయకుడు భూత దేవన్న, ప్రభుత్వ బీసీ వసతి గృహంలో వార్డెన్ నర్సిములు, అంగన్‌వాడీ కేంద్రాలలో టీచర్ మంజుల, రమణ, పద్మ లైబ్రరీలో, గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాలలో గాంధీ విగ్రహం వద్ద త్రివర్ణ పథకాన్ని ఎగురవేసిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పశు వైద్యశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల అధికారులతో పాటు గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, నేతుల గంగన్న, పిడుగు అభిరామిరెడ్డి, మేకల రవికాంత్, కాటేపల్లి సునీతారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ సీనియర్ అసిస్టెంట్ శంకర్, ప్రభుత్వ పాఠశాలల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాలకు సహకారాలు అందించిన వారిని సన్మానించారు.

ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముథోల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, శ్రీకాంత్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శివకుమార్, మండల విద్యా వనరుల కార్యాలయంలో విద్యాధికారి మైసజీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లేష్, ఏరువాక, వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత విజయ్ కుమార్, ఎడీఏ కార్యాలయంలో ఏఓ భాస్కర్, ఐకెపి కార్యాలయంలో ఏపీఓ గురుచరన్ ముథోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ ప్రసాద్‌గౌడ్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ సరోజన, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సూర్యదాస్, జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డా.అనీల్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నారాయణ, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ వెంకటేష్ గౌడ్ ఆయా ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీలలో, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. రబింద్రా, అక్షర, శ్రీవిద్యా, భాష్యం, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.









రక్తహీనత నివారణే లక్ష్యం



నవతెలంగాణ-నార్నూర్

గర్భిణీ, బాలింతల్లో రక్తహీనత నివారణే లక్ష్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమ్ర సంధ్యారాణి, ఆత్రం ఉమా అన్నారు. గురువారం మండలంలోని ఖంపూర్ గ్రామంలోని గర్భిణీ, బాలింతలు గ్రామ పెద్దలతో కలిసి నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా సంపూర్ణత అభియాన్ గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులకు గర్భిణులకు అందిస్తున్న బాలమృతంతో పాటు పాలు గుడ్లు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోని రక్తహీనత లేకుండా చూడాలని సూచించారు. వయసు లేకుండా బాల్యవివాహాలు జరుపవద్దని తద్వారా జరిగే నష్టాలను వివరించారు. ఎవరైనా వయసు లేకుండా బాల్యవివాహాలు జరిపితే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. గ్రామంలో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని దళిత హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు జాదవ్ శేఖర్ అధికారులను కోరారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ సలాం కేశవ్, మాజీ ఎంపీటీసీ గేడం యాత్మబాయి ధర్ము, మహిళ సమైఖ్య సంఘం సభ్యులు కుసుమబాయి, పంచాయతీ కార్యదర్శి కాశిరాం, నాయకులు వెంకట్ రాం, బాలాజీ అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి ఉన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-ఉట్నూర్

రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్, గ్రామపంచాయతీ, ప్యాక్స్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఐబీ చౌక్‌లతో పాటు ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరేసిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల మూలంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. ఈ దేశం కోసం మహనీయులు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో గొప్ప స్థాయిలో నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు తీవ్రత ఎక్కువ ఉంటుందని, నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తోందని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓతో కలిసి వివిధ శాఖలలో మంచి సేవలందించిన అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. పీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్క పాఠశాలలో ఉన్న విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ, మెనూ ప్రకారం భోజనాన్ని అందించేలా చూస్తామన్నారు. ఐటీడీఏలో వస్తున్న సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేస్తున్నామన్నారు. అనంతరం కొందరిని బెస్ట్ అవార్డు సర్టిఫికెట్‌లను అందజేశారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధులలో మంచి పేరు తెచ్చు కునేలా విధులు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, ఐటీడీఏ ఏపీఓ వసంతరావుతో పాటు అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్‌ను కలిసిన బోథ్ నాయకులు

నవతెలంగాణ-బోథ్

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సిరిసిల్ల రాజయ్యను బోథ్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ జి.రాజు యాదవ్ ఆధ్వర్యంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్యను గురువారం నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఆయనను సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబూద్, సురేందర్ పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన రాజీవ్ సద్భావన యాత్ర

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గత ముప్పై రెండేండ్లుగా ప్రతీ సంవత్సరం కొనసాగుతున్న 33వ రాజీవ్ సద్భావన యాత్ర ఆదిలాబాద్‌కు చేరుకుంది. ఆగష్టు 9న పెరంబుదూర్‌లో మొదలైన యాత్ర ఈనెల 20న న్యూఢిల్లీలోని రాజీవ్ గాంధీ సమాధి వీర్ భూమికి చేరుకుంటుంది. ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి యాత్రికులు బస చేశారు. గురువారం ఉదయం క్యాంపు ఆఫీస్ ఆవరణలో జెండా ఊపి యాత్రను ప్రారంభించి, యాత్రికులకు వీడ్కోలు పలికారు.

రేఖానాయక్‌కు ఆస్ట్రేలియాలో సన్మానం

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేళ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు ఆస్ట్రేలియా దేశంలో అరుదైన గౌరవం దక్కింది. ఆ దేశంలోని విక్టోరియా పార్లమెంట్ రాష్ట్ర ఉద్యోగ, పరిశ్రమలు, ట్రీటి అండ్ పీపుల్స్ శాఖ మంత్రి నాటలి హచిన్స్ రేఖానాయక్‌ను శాలువాతో సన్మానించారు. భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆస్ట్రేలియాలో నిర్వహించిన ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ విక్టోరియా (ఐసీఏవీ) నిర్వహించిన వేడుకలకు రేఖానాయక్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేస్తూ, ఐసీఏవీ ప్రశంసా పత్రాన్ని అందచేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ రాజ్ సైనీ, మల్టీ కల్చరల్ కమీషన్ సలహాదారు వేముల రాజు, లేబర్ పార్టీ నాయకుడు ప్రవీన్, ఐసీఏవీ జనరల్ సెక్రటరీ వడ్లకొండ రాజ్ కుమార్, రాజేశ్ పాల్గొన్నట్లు వాట్సాప్ సందేశం ద్వారా వివరించారు. రేఖా నాయక్‌కు దక్కిన గౌరవం పట్ల ఆమె అనుచరులు ఆనందం వ్యక్తం చేశారు.